మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 7-09-2025 | సంపుటి : 14 | సంచిక :92 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 7-09-2025 | Volume :14 | Issue:92 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

# టార్గెట్ తెలంగాణ!



- తాజా పరిణామాల్ని అనుకూలంగా మల్చుకొనే దిశగా బీజేపీ అధిష్ఠానం
- బీఆర్ఎస్ బలహీనపడితే బీజేపీ బలం పుంజుకుంటుందనే అభిప్రాయం
- 10, 11 తేదీల్లో రాష్ట్ర నేతలతో భేటీ.. పార్టీ బలోపేతానికి వ్యూహరచన
- ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం.. బీఆర్ఎస్ నేతలను చేర్చుకోవాలని యోచన
- ఢిల్లీ కనుసన్నల్లోనే రాష్ట్రంలో మొదలుకానున్న రాజకీయ కార్యాచరణ

**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 06(హైదరాబాద్):** తెలంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు వ్యూహాన్ని రూపొందించాలని బీజేపీ అధిష్ఠానం పావులు కదుపుతోంది. అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్రంలో ఎక్కువ అవకాశాలు ఉన్నాయని భావిస్తున్న పార్టీ.. తాజా పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది. బీఆర్ఎసలో ప్రజా బలం ఉన్న నాయకులను చేర్చుకోవడమే కాకుండా.. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులతో సమన్వయానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈనెల తొమ్మిదిన ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించాలని భావిస్తోంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న పార్టీ అగ్ర నేతలు.. 10, 11 తేదీల్లో రాష్ట్ర నాయకులతో ఢిల్లీలో చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతోపాటు ఇతర సీనియర్ నాయకులూ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా, బీఆర్ఎస్‌లో తాజా పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో బలోపేతం అయ్యేందుకు వ్యూహాన్ని రూపొందించనున్నట్లు పార్టీ వర్గాలు వివరించాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించిన విచారణను కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అప్పగించడంతో బీఆర్ఎసను బలహీనపరిచేందుకు తగిన అవకాశం లభించిందని, బీఆర్ఎస్ బలహీనపడితే బీజేపీ పుంజుకునేందుకు పూర్తి అవకాశాలున్నాయని పార్టీ అగ్ర నేతలు యోచిస్తున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు పూర్తి కాగానే రాష్ట్ర కమిటీని నియమించి, తెలంగాణలో రాజకీయ కార్యాచరణను పూర్తిగా ఢిల్లీ కనుసన్నల్లో నిర్వహించాలని యోచిస్తున్నారు. పార్టీ ఎంపీలకు, ప్రజా ప్రతినిధులకు కీలక బాధ్యతలు అప్పజెప్పడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పావులు కదుపుతున్నారు. అలాగే, ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టాలని, బీఆర్ఎస్‌లో ప్రజా బలం ఉన్న నాయకులను బీజేపీలోకి ఆహ్వానించాలని భావిస్తున్నారు. అంతేనా.. రాష్ట్రంలో బీజేపీ ఒకరిద్దరు నేతల కనుసన్నల్లోనే నడుస్తోందని, ఇతర పార్టీల నుంచి వచ్చిన ముఖ్యమైన నేతలను విస్మరిస్తున్నారని సమాచారం అందిన నేపథ్యంలో అన్ని వర్గాల నేతలకూ ప్రాతినిధ్యం కల్పించేలా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయాలని ఢిల్లీ నేతలు యోచిస్తున్నారు. ఆ తర్వాత బీజేపీ రాజకీయ వ్యవహారాల కమిటీని కూడా ఏర్పాటు చేసి సమష్టి కార్యాచరణకు వీలు కల్పించాలని భావిస్తున్నట్లు ఓ సీనియర్ నేత తెలిపారు. దక్షిణాదిన తెలంగాణ తమకు ముఖ్యమైన రాష్ట్రమని, అధికారంలోకి వచ్చేందుకు ఇక్కడ తమకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. కాగా కర్ణాటకలో నవంబరులో బీజేపీకి అనుకూలంగా కీలక పరిణామాలు జరగవచ్చని ఆయన తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో మహేష్ గౌడ్ అత్యవసర భేటీ..



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 06(హైదరాబాద్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఇవాళ(శనివారం) మర్యాదపూర్వకంగా కలిశారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డితో మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. ఇద్దరు నేతలు పలు కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ను అభినందించారు సీఎం రేవంత్‌రెడ్డి. మరోవైపు.. ఈ నెల(సెప్టెంబరు) 8వ తేదీన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరుగనుంది. సోమవారం ఉదయం 11 గంటలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరు కానున్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్‌లు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కోసం వేసిన కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిధులు, జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొననున్నారు.

## దుష్ప్రచారం చేస్తున్నారు.



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 06(హైదరాబాద్)** తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హితవు పలికారు మాజీ మంత్రి హరీష్‌రావు. లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు హరీష్‌రావు ఇవాళ(శనివారం) ఉదయం చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. తమ వ్యతిరేక పార్టీలు మామీద ఎలాంటి కామెంట్లు చేశాయో... కవిత (%ఖుజఊష్ఘు%) కూడా అలాంటి కామెంట్లనే తనమీద చేశారని విమర్శించారు. కవిత ఎందుకు అలాంటి కామెంట్లు చేశారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు ఎరువుల కొరత, వరద ప్రభావం తదితర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దశాబ్ద కాలం కష్టపడి నిర్మించిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా కూల్చే ప్రయత్నం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. కష్టాల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఆదుకునే విషయంలో.. తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవటం కోసం తాను బాధ్యతగా పనిచేస్తున్నానని ఉద్ఘాటించారు. తమ నాయకుడు కేసీఆర్ ఆధ్వర్యంలో కష్టాల్లో ఉన్న ప్రజలను రాష్ట్రాన్ని కాపాడుకోవటమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని హరీష్‌రావు పేర్కొన్నారు.ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి హరీష్‌రావు..

2లో

## రెండురోజులు మద్యం బంద్

**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 06(హైదరాబాద్):** వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని శని, ఆదివారాల్లో బార్లు, మద్యం షాపులు, కల్లు దుకాణాలు మూసి ఉంటాయని సికింద్రాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని అన్ని మద్యంషాపులు శనివారం ఉదయం నుంచి ఆదివారం సాయంత్రం ఆరు గంటల వరకు మూసి ఉంటాయని తెలిపారు. బెల్టుషాపులపై ప్రత్యేక నిఘా పెట్టామని చెప్పారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని చెప్పారు. ఎక్సైజ్ ఎస్ఐలు దామోదర్, అంజయ్య, నవనీతలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారని సీఐ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.




## వరద ప్రభావిత రాష్ట్రాలను సందర్శించనున్న మోదీ..



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 06(హైదరాబాద్):** ఉత్తర భారతంలో వరదల విలయం కొనసాగుతోంది. పంజాబ్ , హిమాచల్, జమ్ముకశ్మీర్‌తో పాటు ఢిల్లీలో కూడా వరదలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్వరలో వరదల బారిన పడిన రాష్ట్రాలను సందర్శించనున్నారు. వరదల వల్ల కలిగిన విధ్వంసం, నష్టాన్ని ఆయన సమీక్షిస్తారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, పరిస్థితిని అంచనా వేయడానికి, కొనసాగుతున్న సహాయ, రక్షణ కార్యకలాపాలను సమీక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక వర్ష ప్రభావిత రాష్ట్రాల్లో పర్యటించనున్నారు.

దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా ఉత్తరాది రాష్ట్రాలు ఎదుర్కొన్న అత్యంత దారుణమైన వాతావరణ విపత్తులో 500 మందికి పైగా మరణించారు. గత కొన్ని రోజులుగా కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, కూలిపోతున్న భవనాలు డజన్ల కొద్దీ ప్రాణాలను బలిగొన్నాయి. రహదారులు మూసుకుపోయాయి. నదులు ప్రమాద స్థాయిలను మించి ప్రవహిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా భూముల్లో పంటలు నాశనమయ్యాయి. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సంభవించిన

2లో

## గంగమ్మ ఒడికి బడా గణేశ్.. హుస్సేన్ సాగర్‌లో ఘన నిమజ్జనం..

**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 06(హైదరాబాద్):** ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో

2లో



# దుష్ప్రచారం చేస్తున్నారు.

అయితే, ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి మాజీమంత్రి హరీష్‌రావు వెళ్లనున్నారు. లండన్ నుంచి తెల్లవారుజామున హైదరాబాద్‌కు ఆయన చేరుకున్నారు. తనపై కవిత చేసిన ఆరోపణలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్, కేటీఆర్‌లతో నేడు సమావేశం కానున్నారు హరీష్‌రావు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ, కవిత ఎపిసోడ్‌పై చర్చించే అవకాశాలు ఉన్నాయి. గత ఆరు రోజులుగా ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే కేటీఆర్ ఉన్నారు.

# వరద ప్రభావిత రాష్ట్రాలను సందర్శించనున్న ప్రధాని మోదీ..

ఆకస్మిక వరదలు నిండా ముంచాయి. ప్రధానమంత్రి మోదీ ఈ నాలుగు రాష్ట్రాలను సందర్శించి సహాయక చర్యలను సమీక్షిస్తారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో రుతుపవన వర్షాలు నిరంతరం కురుస్తున్నాయి. ఈ రాష్ట్రాల్లో ప్రధానంగా జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా ఉన్నాయి, ఈ భయంకరమైన వాతావరణం కారణంగా ఇప్పటివరకు 500 మందికి పైగా మరణించారు. అదే సమయంలో, కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు మరియు ఇళ్ళు కూలిపోవడం వల్ల డజన్ల కొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ భయంకరమైన విపత్తును ఎదుర్కోవడానికి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర సహాయ నిధులను డిమాండ్ చేస్తున్నాయని ప్రభుత్వ అధికారులు వార్తా సంస్థ %ూ×%కి తెలిపారు. ఇంతలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వరదలు, కుండపోత వర్షాల ప్రభావిత రాష్ట్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తారు.

ఈ భయంకరమైన విపత్తు హిమాచల్ ప్రదేశ్‌లోని 12 జిల్లాల్లో విధ్వంసం సృష్టించింది. రాష్ట్రం పూర్తిగా వినాశకరమైన రుతుపవనాల భారాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (%ాణపీూ%) డేటా ప్రకారం, జూన్ 20 నుండి రాష్ట్రంలో 355 మంది మరణించారు. ఇందులో 194 మంది కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, పిడుగులు, నీటిలో మునిగిపోవడం వల్ల మరణించగా, భారీ వర్షాల సమయంలో రోడ్డు ప్రమాదాల్లో 161 మంది మరణించారు. ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం (సెప్టెంబర్ 5) నాటికి 1,087 రోడ్లు మూసుకుపోయాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (%ాణపీూ%) తెలిపింది. అదనంగా, రాష్ట్రవ్యాప్తంగా 2,838 విద్యుత్ సరఫరా లైన్లు, 509 నీటి సరఫరా పథకాలకు అంతరాయం ఏర్పడింది. హిమాచల్ ప్రదేశ్‌లో మొత్తం ఆర్థిక నష్టం రూ.3,979.52 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు నివేదించింది. మణిమహేష్ యాత్రలో భారత వైమానిక దళం సహాయక చర్యలను ప్రారంభించింది.

పంజాబ్ దశాబ్దాలలో ఎన్నడూ లేనంత దారుణమైన విపత్తును ఎదుర్కొంటోంది, 23 జిల్లాల్లోని 1,900 కి పైగా గ్రామాలు జలమయం అయ్యాయి. కనీసం 43 మంది మరణించారు. 1.71 లక్షల హెక్టార్ల భూమిలో పంటలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో భారీ వరదలు సృష్టించిన విపత్తును ఎదుర్కోవడానికి పంజాబ్ ప్రభుత్వం ప్రధానమంత్రి నుండి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని కోరింది. దాదాపు 1,48,590 హెక్టార్ల వ్యవసాయ భూమి మునిగిపోయింది. అన్ని నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం రెండు అంచనా బృందాలను నియమించింది. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పంజాబ్‌లోని వర్ష ప్రభావిత జిల్లాలను సందర్శించి, ప్రధాని మోదీకి వివరణాత్మక నివేదికను సమర్పించనున్నారు.

# గంగమ్మ ఒడికి బడా గణేశ్.. హుస్సేన్ సాగర్‌లో ఘన నిమజ్జనం..

గంగమ్మ ఒడికి చేర్చారు.నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహాగణపతితో పాటు అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గణపయ్యను కీర్తిస్తూ నినాదాలు చేశారు. 'జై జై గణేశా... బై బై గణేశా' అంటూ ఏకదంతునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ అపుర్వ ఘట్టాన్ని వేలాది మంది ప్రజలు స్వయంగా వీక్షించగా.. కోట్లాది మంది టెలివిజన్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రత్యక్షంగా చూసి పరవశించిపోయారు. ఇక, ఖైరతాబాద్ శోభాయాత్ర జరిగే మార్గంలో ముందుగానే పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పటిష్ఠమైన భద్రత చర్యలు చేపట్టడంతో బాహుబలి క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ప్రశాంతంగా ముగిసింది.

# 75 వేలకు లడ్డు కైవసం చేసుకున్న పోతు కానీ రాజు



**ఘట్కేసర్ సెప్టెంబర్ 6 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉన్న తొమ్మిది రోజులుగా గణనాథుని పూజలు అందుకున్న లడ్డుని 75 వేలకు వేలంపాటలో గెలుచుకున్న పోతు కానీ రాజు. రాజు మాట్లాడుతూ లడ్డు కైవసం చేసుకోవడం ఆనందకరమని, సాయి నగర్ వాసులందరినీ దేవుడు చల్లగా చూడాలని ఆ దేవుని ప్రార్థించాలని చెప్పారు.
ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ గణేష్ ఉత్సవసమితి అధ్వర్యం లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దగ్గర ఏర్పాటు చేసిన చేసినా మహా గణనాధుని దర్శించుకొని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ముస్తి ప్రభాకర్ ,మంద సుమన్ రెడ్డి ,అన్ రెడ్డి రాజీ రెడ్డి ,పాలకుర్తి ప్రవీణ్ ,లింగాల ఐలేష్ ,వేణు మహంకాళి,సంతోష్ , రామ్ ,సంతోష్ ,బుచ్చిరెడ్డి ,ప్రవీణ్,ప్రశాంత్ రెడ్డి ,శ్రీదర్ ,విక్రమ్ గౌడ్,రాజేష్,లక్ష్మణ్,మేకల రాగవేందర్ రెడ్డి ,దీపు గౌడ్ ,చింటు కాలనీ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రి వర్కర్స్ యూనియన్ నుంచి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**కాజీపేట, సెప్టెంబర్ 6 నమస్తే హైదరాబాద్** భవన నిర్మాణ కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఎక్స్గ్రేషియా ప్రకటించడం పట్ల కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రి వర్కర్స్ యూనియన్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం వలన కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల సమస్యల పట్ల చూపిన స్పందనకు యూనియన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కూలీల సమస్యలు పరిష్కార దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలోని అట్టడుగు వర్గాలకు ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు గబట ఎల్లేష్ మాట్లాడుతూ, "ఇకపై భవన నిర్మాణ కార్మికులు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్న నమ్మకం కలిగింది" అన్నారు. ప్రధాన కార్యదర్శి కనకం శివకుమార్ మాట్లాడుతూ, "కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు బస్కే రాజు, ఇనుగాల సతీష్, బొల్లె శ్రీనివాస్, కోశాధికారి షేక్ జలీల్ అహ్మద్, కీర్తి సురేష్, ఉపాధ్యక్షులు దార్ల రాజకుమార్, సంద్ర లాజర్, ఆవారా లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శులు ఇల్లందుల ఐలేష్, సిరిసపల్లి శ్రీనివాసరావు, సిద్ధాంతి విల్సన్, ఆర్గనైజర్లు మంద రాజ్ కుమార్, తిరుపతయ్య, కనకం అనిల్ తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.



# భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ స్వాగత వేదికను సందర్శించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికను సందర్శించడం జరిగింది.

అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ 11 రోజులు పవిత్ర పూజలు అందుకొని నిమజ్జనానికి బయలుదేరిన గణనాధులకు స్వాగత వేదిక ఏర్పాటు చేసి వారికి స్వాగతం పలుకుతూ మండప నిర్వాహకులకు మంచినీళ్లు పులిహోర పొట్లాలు అందిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందిస్తూ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితికి భాగ్యనగరంలోనే ఒక ప్రత్యేకత ఉందని ప్రతి ఒక్కరినీ సంఘటితం చేసి ఐక్యతను చాటే ఉత్సవ సమితి సభ్యులందరినీ వినాయక చవితి సందర్భంగా అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కమిటీ సభ్యులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, ఈగ సంతోష్ ముదిరాజ్,కోకొండ జగన్, చిలుకూరి శ్రీకాంత్, విటల్, వినోద్, బొమ్మల సుధాకర్ మొదలగువారు పాల్గొన్నారు.

# గొట్టిముక్కల కుమార్ కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి

**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 6(ధర్మసాగర్):** ధర్మసాగర్ మండలము నారాయణగిరి గ్రామం మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నారాయణగిరి మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి నారాయణగిరి గ్రామానికి చెంది గొట్టిముక్కల కుమార్ మృతి చెందగా విషయం తెలుసుకున్న ధర్మసాగర్ మండల బి ఆర్ ఎస్ ఇంఛార్జి మాజీ సర్పంచ్ కర్ర సొమిరెడ్డి 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్ట వెంకట్రజం యూత్ అధ్యక్షుడు దాసరి రాజ్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు కొత్తకొండ కుమార్ అప్పని రామ కృష్ణ భాషబోయిన లింగయ్య తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనోత్సవం లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్)** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలు చోట్లలో నిర్వహించిన అన్నదాన, నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ వి.నగర్ కాలనీ, మణికంఠ యూత్ అసోసియేషన్,మర్రిగూడెం, కే.ఎల్.రెడ్డి నగర్,శివాజీ సోల్జర్స్,బిర్లా మందిర్, రాజీవ్ గృహకల్ప,ఎఫ్.సి.ఐ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమంలో నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు





**బోడుప్పల్ , సెప్టెంబర్ 6(నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు నవరాత్రి వేడుకలో భాగంగా మండపం వద్ద సంవృద్ధి స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సుష్మ బృందం చే ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది శివాష్టకం, హిమగిరితనయ,జెమ్ జెమ్ తనన, గజాననయుతం గణేశ్వరమ్ అంశాలను కార్తీక. హరిప్రియ. శివ వర్దిని,శాన్వి,అభిజ్ఞ, అమూల్య,వరాలిక, అన్విక, జశ్విత,కుందన, వేదాన్షి, తదితరులు నృత్య ప్రదర్శనలు చేసి మెప్పించారు. సుష్మ వారి బృందాన్ని వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే శంకర్ రెడ్డి. అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం భాస్కర్, డి వెంకట్ నారాయణ,పి నరసింహారావు, ఎం రమేష్ గౌడ్, డి రాజు యాదవ్, బి ఫుల్ సింగ్ నాయక్ ,జి కిషోర్ ,సి హెచ్ కిరణ్ కుమార్, కే గౌతమి కాలనీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఎంక్లేవ్ ఘనంగా గణపతి నిమర్జన వేడుకలు.

**వేలంపాటలో 1.84 లక్షలకు లడ్డును దక్కించుకున్న సంపత్ రెడ్డి**

**దొంతిరి హరిశంకర్ రెడ్డి చేతుల మీదుగా లడ్డు అందజేత**





**మేడిపల్లి, సెప్టెంబర్ 6 (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ లొ కొలువైన గణనాథుడు తొమ్మిది రోజులు విశేష పూజలు అనుకున్నారు. స్వామి వారి పవిత్రమైన లడ్డు ను వేలంపాటలో మసిరెడ్డి సంపత్ రెడ్డి దంపతులు 1,84లక్షలకు దకించుకున్నారు.మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి వారికి లడ్డును అందించారు.అనంతరం స్వామి వారి నిమర్జన కార్యక్రమం లొ ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# గురక వీరారెడ్డి పార్టీకి చేసిన సేవలు మరవలేనివి.!!





**నమస్తే హైదరాబాద్):** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో తెలుగుదేశం నాయకుడు గురక వీరారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం స్థాపించటం నుండి గురక వీరారెడ్డి సేవల గురించి మాట్లాడుతూ 1983 సంవత్సరం నుండి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నుండి సామాన్య కార్యకర్తగా అడుగుపెట్టి అంచలంచలుగా ఎదుగుతూ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సాగునీటి సంఘం అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీకి ఎలలేని సేవలు చేసి తుది శ్వాస వరకు ఆయన తెలుగుదేశం పార్టీలో కొనసాగించారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు కార్యక్రమంలో అవులంపల్లి కేశవరెడ్డి"" ఆయన కుమారుడు గురుక మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేటలో నవ యువక యూత్ అసోసియేషన్ మరియు మారుతీ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్, పరమేష్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వినోద్ కుమార్, తూమ్ శైలేష్, తూమ్ పంచశీల శ్రీనివాన్,జిల్లా మనోజ్, మరియు అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు శనివారం విఘ్నేశ్వరుని విశేష పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గణనాయకుడి ఆశీర్వాదాలను పొందారు. పూజ అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు, మరియు అన్నదానం కార్యక్రమ%శీ% లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు వేముల మహేష్,పండుగ సూర్య పోలేబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు తధితరులు పాల్గొన్నారు.

# వేలంపాటలో లడ్డును లక్ష రూపాయలకు గెలుచుకున్న గుండె శ్రీరాములు



**పోచారం సెప్టెంబర్ 6 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ పోచారంలో వివేకానంద యూత్ అసోసియేషన్ లో గత పది రోజులుగా పూజలు అందుకుంటున్న విఙ్ఞేశ్వర లడ్డూని వేలంపాటలో లక్ష రూపాయలకు దక్కించుకున్న గుండె శ్రీరాములు ఫ్యామిలీ.

శ్రీరాములు మాట్లాడుతూ లడ్డు కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందని, పోచారం గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థించానని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్స్ గుండె ఉపేందర్, గుండె సురేష్, సభ్యులు గుండె నాగరాజు, శ్యామ్, హనుమంతు, నరసింహ, పోచారం ప్రజలు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ లో గణనాథులను దర్శించుకున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక న పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గణేష్ మండపాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.గణనాథుడి ఆశీస్సులతో గచ్చిబౌలి డివిజన్ ప్రజలు అభివృద్ధి, శ్రేయస్సు సాధించాలని కోరుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,స్థానిక నేతలు,భక్తులు,మహిళలు, పిల్లలు,కాలనీ వాసులు,కార్యకర్తలు,గణేష్ మండపాల నిర్వహకులు,గణేశ భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉప్పల్ భగాయత్ లో లడ్డు వేలంలో 3 లక్షల 45 వేల రూపాయలు పలికిన గణేష్ లడ్డు

### – కైవసం చేసుకున్న ఆరెంజ్ ఆర్త అపార్ట్మెంట్ వాసులు

**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద 11 రోజులు విశిష్ట పూజలందుకున్న గణేష్ లడ్డు వేలం పాటలో 3 లక్షల 45 వేలకు లేఔట్ లోని ఆరంజ్ ఆర్ధ అపార్ట్మెంట్ వాసులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ వాసులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మాదాపూర్ శిల్పారామంలో శనివారం సాయంత్రం హంపి థియేటర్ లో కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.మోహన మురళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు తిరునగరి లలిత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశ స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ, పరమ పురుషుడు, బ్రహ్మమొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడ గమన అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ శ్రీ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉమా శంకర్ , ప్రీతి ఆనందరావు కళాకారులను అభినందించారు.

## బొల్లంపల్లి గ్రామాల్లో ఎన్సీడీ పరీక్షలు నిర్వహించిన డాక్టర్ హర్షవర్ధన్



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 6)** నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో శనివారం డాక్టర్ హర్షవర్ధన్ ఎన్సిడి పరీక్షలు నిర్వహించారు.అందులో భాగంగా 30 సంవత్సరాలు పై బడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. సమస్య ఉన్నవారిని గుర్తించి వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక రక్తపోటు, మధుమేహంతో పాటు దేశ వ్యాప్తంగా పెరిగిపోతున్న అసంక్రామిక వ్యాధులను కట్టడి చేసేందుకు జాతీయ ఆరోగ్య మిషన్ 30 సంవత్సరాలు దాటిన ప్రజలందరికీ నాన్ కమ్యూనికెబుల్ డిసీజెస్- ఎన్సిడి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పార్వతి,సంధ్య,ఆశా కార్యకర్తలు శైలజ,రాంబాయి,జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై దాడి,హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**నమస్తే హైదరాబాద్** శ్రీకాకుళం జిల్లాలో రజకుల పైన దాడులు 68 ఏళ్ల పైబడిన ఒక రజక మహిళ దారుణ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,శ్రీకాకుళం జిల్లా,కొత్తవలస గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన 6 మంది రజకుల తలలు పగులగొట్టటం,ఒక 70 సంవత్సరాల మహిళను హత్య చేయడం చాలా సిగ్గుచేటు అని తెలిపారు. ఈ సంఘటనను రజక వృత్తిదారుల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తుంది.తప్పనిసరిగా దాడి,హత్యకు పాల్పడినవారు ఎంతటి వారైనా సరే అరెస్టు చేసి వారికి జీవిత ఖైదు శిక్ష విధించాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య డిమాండ్ చేశారు.

## వినాయక నిమజ్జనం లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ,రామంతాపూర్ , చిలుకా నగర్ ఉప్పల్ డివిజన్లలో గణేశ్ యూత్ అసోసియేషన్ ఆదర్శనగర్, వరికుప్పల గణేష్ ఆధ్వర్యం లో,భూలక్ష్మి ఫ్రెండ్స్ ఉప్పల్ భరత్ నగర్, ఓల్డ్ రామంతాపూర్ భవాని నగర్ ముత్యాల యోగి ఆధ్వర్యం లో,పొట్టేల్ పరేష్ కురుమ రామ్ రెడ్డి నగర్ హబ్సిగూడ డివిజన్,రామాంతపూర్ శ్రీనగర్ కాలనీ సతీష్ గౌడ్ ఆధ్వర్యం లో మండప నిర్వాహకులు అద్వర్యం లో వినాయక నిమర్జనం ఊరేగింపు లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడి ,పాల్గొన్నారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు అక్కడే ఉండి స్వయంగా పర్యవేక్షించి, భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో సవ్యంగా ఉత్సవాలు జరిపిన గణేష్ మండపాల నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## టీ పీసీ సీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్





**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** పటిష్టమైన నాయకత్వంతో, అకుంఠిత దీక్షాదక్షతలతో, మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకున్న ప్రజా నాయకుడు, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం రవికుమార్, పీసీసీ జనరల్ సెక్రెటరీ కొమురయ్య, సత్యనారాయణమూర్తి, పింగళి ప్రసాద్ ప్రసాద్ యాదవ్,పాషా తదితరులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన నాటి నుంచి నేటి వరకు పార్టీలోని అన్ని వర్గాల నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ సరియైన న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంలో ముందుంటూ అందరికీ సానుకూలంగా వ్యవహరిస్తున్న మహేష్ గౌడ్ అధిష్టాన వర్గం మన్ననలు అభినందనీయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఎనలేని కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కు బీసీ వర్గాలు అండగా ఉంటాయని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు మహేష్ గౌడ్ చేస్తున్న కృషి ఎనలేని అన్నారు.

## దేవేందర్ నగర్ కాలనీ అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర.....

**వినాయక నిమజ్జన వేడుకల్లో చిన్నారుల సందడి..**

**-వేలంలో లడ్డూ వేలం పాటలో 35 వేలకు మైల మల్లేష్ కైవసం చేసుకున్న**



**వేడిపల్లి సెప్టెంబర్ 06**( నమస్తే హైదరాబాద్):గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ కాలనీలో కార్యసిద్ధి విఘ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పార్వతీ తనయుడు వినాయకుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. వైభోగంగా,అత్యంత భక్తి శ్రద్దల నడుమ వినాయకుని ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన కాలనీ నుంచి పెద్దసంఖ్యలో భక్తులు గణేష్ డిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నవరాత్రి పూజలు అందుకున్న గణేష్ లడ్డూ వేలం పాట హెూరాహెూరీగా సాగింది.చివరకు 37 వేల రూపాయలకు పాట పాడి దయ్యాల అలివేలు శ్రీనివాస్ దంపతులు,జోగు కోమలత నరేష్ దంపతులు రెండవ 16,500లడ్డూను కైవసం చేసుకున్నారు.గణనాథుడు ఆటంకాలు లేని ఆనందమయ జీవితాన్ని ప్రజలకు అనుగ్రహించాలని, తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ తల్లి ఒడిలోకి చేరుకుంటున్న సందర్భంగా గణేష్ శోభాయాత్ర లో పిల్లలు,మహిళలు,వృద్ధులు కోలాహలంగా,రంగులను చల్లుకుంటూ ప్రశాంతంగా అంగరంగ వైభవంగా గణనాథుని ఊరేగింపుగా ఘనంగా శోభాయాత్ర నిర్వహించి గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని వద్ద నవరాత్రులు ఎంతో నిష్ఠతో పూజలందుకున్న గణేష్ ని లడ్డూ వేలంపాటలో కైవసం చేసుకోవడం అదృష్టమని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో అంతా మంచే జరగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మారాటి మల్లేష్,మరాటి మత్స్యగిరి, సాత్విక్,కార్యసిద్ధి విఘ్నేశ్వర అసోసియేషన్ సభ్యులు జోగు నరేష్,మైల మల్లేష్, బండ మహేందర్,తుప్పతి నరేష్,బండ రవి, హనుమంతు రాజు, దయ్యాల సాయి,దయ్యాల క్రాంతి కుమార్,జోగు రమేష్, మరాటి చంద్రకాంత్,జెట్ట శివ, మరాటి యశ్వంత్,మరాటి సందీప్,మరాటి సాయి తేజ,వాసురి చంద్ర ప్రసాద్, కాలనీ వాసులు,బండ బిరప్ప,జోగు మల్లయ్య,మల్ల క్రిష్ణ, రేగు కుమారస్వామి, మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫోన్ పే, క్యూఆర్ కోడ్ ద్వారా రుణాలను చెల్లించాలి.. వె లుగు ఏపీఎం సురేష్



**నమస్తే హైదరాబాద్:**,రాష్ట్ర ప్రభుత్వం డిఆర్డిఏ వెలుగు ద్వారా పొదుపు మహిళలకు అందజేస్తున్న శ్రీ నిధి రుణాలను తిరిగి చెల్లించాలని తెలుగు ఏపిఎం సురేష్ అన్నారు.సులభతరంగా శ్రీనిధి మొబైల్ యాప్ ఏ విధంగా ఫోన్ పే , క్యూఆర్ కోడ్ ద్వారా చేయాలనేది వెలుగు కార్యాలయంలోశిక్షణ కార్యక్రమము శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు చెల్లించే రుణాలను బ్యాంకులు దగ్గరికి వెళ్లే పని లేకుండా నేరుగా ఫోన్ పే లేదా క్యూఆర్ కోడ్ ద్వారా వాళ్ళ స్త్రీనిధి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించవచ్చునీ చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు తీసుకున్నటువంటి సిఐఎఫ్ శ్రీనిధి ఉన్నతి రుణాలను సకాలంలో చెల్లించాలని ఆయన తెలియజేశారు. ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసి వెలుగు మహిళా మార్పు ద్వారా సరుకులు ఎక్కువ మొత్తంలో కొనే విధంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు శ్రీకాంత్ రెడ్డి, దేవిక, పద్మజ, అనిత, అకౌంటెడ్ రజిని, వివోఏలు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో యూరియా కోసం తల్లడిల్లుతున్న రైతన్నలు






**నమస్తే హైదరాబాద్,సెప్టెంబర్ 6 (ధర్మసాగర్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువులు ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాయనీ రైతన్నలు వాపోయారు. నాటు వేసి నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు యూరియావేయకపోవడంతో పొలాలన్నీ ఆగమైపోతున్నాయని కన్నీరుపెట్టుకుంటున్నారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కొంచెం కూడా జాలి కలగకుండా రైతులను ఎరువుల కోసం గంటల తరబడి లైన్లో ఉంచడం చాలా బాధాకరమని రైతన్నలు తల డిల్లిపోతున్నారు.

# ఎంఎల్ఆర్ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**రూ, 4,86,000 లక్షలకు వేలంపాట.**
**లడ్డును కైవసం చేసుకున్న పిల్లి అనూష,శ్రీకాంత్ పటేల్ దంపతులు.**







**నమస్తే హైదరాబాద్ సెప్టెంబర్ 06 (బోడుప్పల్ ):** చెంగిచర్ల ఎం.ఎల్.ఆర్, అక్షయ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకున్నారు. అందరి సమక్షంలో గణేష్ మండపంలో లడ్డూ వేలంపాట నిర్వహించుకున్నారు. నిష్ట,నియమాలతో పూజలు చేసిన గణేశుడి ప్రసాద లడ్డూ కోసం భక్తులు పోటీ పడ్డారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న ఈ వేలంపాటకు భక్తులు,స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆసక్తికరంగా సాగిన పోటీలో చివరికి పిల్లి అనూష, శ్రీకాంత్ పటేల్ దంపతులు రూ.4,86,000/- కి గణేశుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. విజయం సాధించిన అనంతరం మంగళ వాయిద్యాల నడుమ, కుటుంబ సభ్యులతో కలిసి లడ్డూను ఇంటికి తీసుకువెళ్లిన దంపతులను స్థానికులు, భక్తులు అభినందించారు. అలాగే పట్టు వస్త్రము కేతిరెడ్డి స్వర్ణలత,శశిధర్ రెడ్డి దంపతులు రూ,38000 కైవసం చేసుకోగా గణనాథుని ఉండి బొమ్మల రజిత, శ్రీనివాస్ రెడ్డి దంపతులు రూ, 52 వేలకు ఉండిని వేళం పాటలో దక్కించుకున్నారు. గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వీరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కొత్త రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త విక్రమ్ గౌడ్, బోడుప్పల్ బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు, ఏర్పుల మహేష్, మరియు కళ్యాణ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి,కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, గణనాథుని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులను ఘనంగా సత్కరించారు.

# లడ్డు వేలంపాటలో 6 లక్షల 60 వేలకు లడ్డూ కైవసం చేసుకున్న జంధ్యాల శ్రీనివాస్

**– శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, అసోసియేషన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు**



**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్)** రామంతపూర్ ప్రధాన రహదారి డి మార్ట్ వద్ద 33వ సంవత్సరం శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలోని గణనాథుని లడ్డును శనివారం నిర్వహించిన వేలం పాటలో స్థానిక కాంట్రాక్టర్ జంధ్యాల శ్రీనివాస్ (బొట్టు శీను) రూ.6 (ఆరు) లక్షల 66 వేలకు కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న జంధ్యాల శ్రీనివాస్ ను మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ,శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారు వెంకట్రావు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# బాలుడిని తల్లిదండ్రులకు అప్పజెప్పిన ఎస్సై




**నమస్తే హైదరాబాద్ :** రైల్వే స్టేషన్ ఏరియా నందు శనివారం బాలుడు అర్థం కాని పరిస్థితిలో తిరుగుతుండగా పోలీసులు గుర్తించి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. ఎస్సై జనార్ధన్ బాలుడి ఫోటోను గ్రూపుల్లో పెట్టి ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, శ్రీను లకు అప్పజెప్పారు. పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు ఎస్సై కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జోనల్ ఇంచార్జ్ స్నేహలత పాల్గొన్నారు. స్నేహలత మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని అన్నారు. సర్వేపల్లి ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ అత్యున్నతమైన పదవీ రాష్ట్రపతి పదవిని అధిరోహించారన్నారు.

మనలో జ్ఞానాన్ని సృష్టించే బ్రహ్మ, విజ్ఞానాన్ని వికసింప చేసే విష్ణువు, అజ్ఞానాన్ని మసి చేసే మహేశ్వరుడు ఉపాధ్యాయులలో దాగి ఉంటారు అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు అన్నారు. మనిషిని మనిషిగా మార్చే మహనీయులు ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తులు వేరైనా చేసేది ప్రజాసేవే





**నమస్తే హైదరాబాద్ :** వృత్తులు వేరైనా చేసేది ప్రజాసేవే, అమరావతిఅభివృద్ధి కోసంవిరాళాలు అందించిన గ్రీన్ అంబాసిడర్లను సన్మానించిన డాక్టర్ మనోజ్ ఈరోజు పెద్ద పాలపర్రు గ్రామంలో ముదినేపల్లి మండలాధ్యక్ష్యులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, ఆదిత్య చౌదరి అధ్యక్షతన గ్రామ సచివాలయం గ్రీన్ అంబాసిడర్స్, (గ్రామ పారిశుధ్య సిబ్బంది), సచివాలయ సిబ్బంది తమ వంతుగా మన రాష్ట్ర అభివృద్ధి మన చేతుల్లోనే వున్నదని, భవి తరాలకు,బంగారు భవిష్యత్తు గురించి నేడు మనం చేసే చిన్న సహాయం మన రాష్ట్రాభివృద్ధి చేయటానికి మనవంతుగా చేయి చేయి కలిపి అమరావతి రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవటానికి మా ఆంధ్రుల ఆడపడుచు 2వ సారి చంద్రన్న చేతుల మీదుగా అమరావతి బ్రాండ్ అంబాసిడర్ గా నియమింపబడి నడుంబిగించి తన తండ్రితో కలసి 116 రూపాయలు ను నవ్యాంధ్ర నిర్మాణం కోసం ఇచ్చిన పిలుపుతో పెదపాలపర్రు గ్రామ పంచాయతీ గ్రీన్ అంబాసిడర్స్ (పారిశుధ్యకార్మికులు), సచివాలయ సిబ్బంది అందరూ కలసి,ఒక్కొక్కరుగా 116రూపాయలు సీ.అర్.డీ.ఏ. అకౌంట్ కి ఫోన్ పే ద్వారా వేయించామని, ప్రతి ఒక్కరూ విధిగా తమ,తమ, శక్తిమేరకు వెనుకబడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంని ముందుండి అభివృద్ధి కోసం సహాయం అందించాలని చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి కోరారు. సచివాలయ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించినందుకూభినందిస్తూ, . డాక్టర్ మనోజ్ పేదలకు ఉచితంగా వైద్యం చేస్తూ నిస్సహాయ నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారు చేస్తున్న సేవ కార్యక్రమాలు వెలకట్టలేని వనియూ,ఈ రోజు మావంతుగా అమరావతి నిర్మాణం కోసం విరాళాలు ఇచ్చినందుకు పాదాభిషేకం చేసి దుస్సాలువాలతో సచివాలయ సిబ్బందిని సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ ముదినేపల్లి మండలాధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,ఆదిత్య చౌదరి పత్రికా ముఖంగా తెలియచేసారు, ఈ కార్యక్రమంలో, బి.జే.పీ. పార్టీ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు, సర్పంచ్ గంటా రాకేష్ పంచాయతీ సెక్రటరీ ఎం గోవర్ధన్ రావు,సచివాలయం సిబ్బంది, ఎం.ఎల్. హెచ్. పి.శరణ్య, ఏ ఎన్ ఎం,మాధవి,ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జనం సందర్భంగా తుంగతుర్తి రవి ప్రత్యేక పూజలు

**వివిధ కాలనీల వినాయక మండపాల సందర్శన**
**రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు**










**మేడిపల్లి,సెప్టెంబర్ 6 (నమస్తే హైదరాబాద్) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో,కన్నుల పండుగగా నిర్వహించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి ఘట్టమైన నిమజ్జన కార్యక్రమం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి వివిధ కాలనీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు మండపాల వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు,అనంతరం గణపతి లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డు దక్కించుకున్న భక్తులకు వినాయక లడ్డును అందించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వరుని సకల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,సుఖ,సంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ఆ గణనాధున్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలా అసోసియేషన్ సభ్యులు,యూత్ కమిటీలు,డివిజన్ల అధ్యక్ష,కార్యదర్శులు వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆక్రమణదారుల సరికొత్త ఎత్తులు



విలువైన ప్రభుత్వ స్థలాలను కొట్టేసేందుకు అక్రమార్కులు కొత్త ఎత్తులు వేస్తున్నారు. నేరుగా ఆక్రమణలకు అవకాశం లేనిచోట దేవుళ్ల విగ్రహాలను నెలకొల్పి సెంటిమెంట్‌ను రేకెత్తిస్తున్నారు. కొంతకాలం తర్వాత ఆ స్థలాలను సొంతం చేసుకుంటున్నారు. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలు పరులపరమవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఆ పార్టీ నాయకులు రూ.కోట్ల ఆస్తులను స్వాహా చేశారు. దర్శి–పొదిలి రోడ్డులో వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న కాటేరువాగు అధిక శాతం ఆక్రమణకు గురైంది. దర్శి–పొదిలి ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న సుమారు ఎకరం స్థలం కోట్ల రూపాయల ధర పలుకుతోంది. ఆ రోడ్డుకు సమీపంలో కాటేరు వాగుకు సంబంధించిన భూమిని కొట్టేసేందుకు వైసీపీ నాయకుడు మూడేళ్ల క్రితం ప్రయత్నించాడు. అది సాధ్యం కాకపోవడంతో సరికొత్త ఎత్తుగడ వేశాడు. కొంతమంది అక్రమార్కులతో కలిసి ఆ భూమిలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేశాడు. ప్రభుత్వ అధికారులు అక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టి వదిలేశారు. ఆ స్థలం సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా ముండ్లమూరు మండలంలోని పసుపుగల్లులో వైసీపీ నాయకుడు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టగా పోలీసు అధికారులు తొలగించారు. అయితే వైసీపీ నాయకుడు ఆ స్థలాన్ని ఎలాగైనా దక్కించుకోవాలన్న ఉద్దేశంతో రెండు రోజుల క్రితం అక్కడ దేవుళ్ల బొమ్మలు ఏర్పాటు చేశారు. ఈ స్థలాన్ని ఆలయాల నిర్మాణానికి ఇస్తున్నట్లు ప్రకటించాడు. ప్రభుత్వ స్థలంలో దేవుళ్ల బొమ్మలు పెట్టి సమస్య మరింత జటిలం చేస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు వెళ్లి ఆ బొమ్మలను తొలగించారు. అధికారులు ఇలాంటి చర్యలను ఆదిలోనే కట్టడి చేసి ఉంటే ఇలాంటి ఆలోచన అక్రమార్కులకు వచ్చేదికాదు. వారు పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వ స్థలాల స్వాహాకు రకరకాల ఎత్తులు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సిద్దాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు...

**పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు..**
**విద్యార్థి విద్యార్థినీలు భవిష్యత్తులో ఉన్నత విద్యను సాధించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ప్రోత్సహించారు...**
**విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి మరింత శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు సూచలను అందించారు..**
**ప్రాథమిక పాఠశాలకు నూతన భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి కట్టిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు...**









**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేకంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థి, విద్యార్థినీలతో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడి వారికి క్రమశిక్షణ, కష్టపడి చదువుకోవడం, సమయాన్ని వృధా చేయకుండా వినియోగించుకోవడం వంటి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను సాధించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ప్రోత్సహించారు.పాఠశాలలో అవసరమైన సదుపాయాల విషయంలో తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇస్తూ, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు....అలాగే ఇటీవల టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు అందుకున్న ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచిలని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన సెమినార్ హాల్ సందర్శించారు. పాఠశాలకు విచ్చేసి మౌలిక సదుపాయాలను పరిశీలించిన సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీలు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు...ఈ సందర్భంగా పాఠశాల మౌలిక సదుపాయాలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే సిద్దాపూర్ ప్రాథమిక పాఠశాలకు నూతన భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి కట్టిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు కృషి, క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించి, ఉపాధ్యాయులు మరింత నిబద్ధతతో బోధించాలని కోరారు. గ్రామస్థులు మరియు పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు....

ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగెళ్లపెల్లి తిరుపతి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు జట్టి యుగేందర్, హసన్ పర్తి మండల ఉపాధ్యక్షుడు మంద రాజు, బొల్ల రాకేష్, బాల్నే విజయ్, జంగాం కిరణ్, తబెటి శివ,రామకృష్ణ, స్థానిక గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.....

# ఇండియా కూటమి మధ్య కుదిరిన సీట్ల పంపకాలు



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలపై విపక్ష 'ఇండియా' కూటమి మధ్య అవగాహన కుదిరింది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ నివాసంలో శనివారంనాడు జరిగిన సమావేశంలో ఈ మేరకు భాగస్వామ్య పక్షాల మధ్య ఒక అవగాహన కుదిరినట్టు పార్టీ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'ఇండియా' కూటమి కింద పశుపతి కుమార్ పరస్ సారథ్యంలోని రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ , జారా?ండ్ ముక్తి మోర్చా కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు, వికాశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ)లతో పాటు ఆర్జేఎల్‌జేపీకి కూడా సీట్లు కేటాయింపు జరుగుతుంది. ఆర్జేడీ తమ కోటా నుంచి జేఎంఎంకు సీట్లు కేటాయిస్తుంది. అహ్లాదకరమైన వాతావరణంలో సమావేశం జరిగిందని, సీట్ల పంపకాలపై భాగస్వామ్య పార్టీలు ఒక విస్తృత అవగాహనకు వచ్చాయని సమావేశానంతరం బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ రామ్ తెలిపారు. గత ఎన్నికల్లో జరిగినట్టు కాకుండా కాంగ్రెస్, ఇతర పార్టీలు తమకు గట్టి పట్టున్న నియోజకవర్గాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతాయని చెప్పారు. ఈసారి 'ఇండియా' కూటమి కొత్త భాగస్వాములు కూడా చేరడంతో ప్రధాన భాగస్వామ్య పార్టీలు సీట్ల విషయంలో కొంత రాజీపడాల్సి రావచ్చని అన్నారు. ఆర్ఎల్‌డీ, కాంగ్రెస్ మధ్య సీట్లపంపకాల్లో గొడవలు ఉన్నాయన్న ఊహాగానాలను ఆయన కొట్టేశారు. రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' గ్రాండ్ సక్సెస్ అయిందనీ, అంటే దాని అర్థం ఇతర పార్టీలు కాంగ్రెస్‌కు తమ సీట్లు త్యాగం చేయాలని కాదని అన్నారు. కాగా, ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఉన్నత స్థాయిలో మరో సమావేశం జరగవచ్చని, రాబోయే రెండు వారాల్లో సీట్ల పంపకాల ఒప్పందంపై లాంఛన పూర్వకంగా ఒక ప్రకటన చేసే అవకాశాలున్నాయని ఆర్జేడీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలంలోని 15 గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకున్న 33 మంది సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 24 లక్షల 4వేల 239 రూపాయలను పంపిణీ చేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో ఏటుకూరి బ్రహ్మయ్య, అర్తిమల్ల రమేష్, వడ్లమూడి అప్పారావు, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, బెల్లంకొండ రాంగోపాల్రావు భాష్యం ఆంజనేయులు మద్దినేని సత్యం గల్లా బాబురావు మక్కెనసాగరు ఎస్ కే దిలీప్ సరిపూడి కృష్ణకుమారి గంగినేని లీలావతి పుష్పలత సరిపూడి గోపి పరుచూరి పూర్ణచంద్రరావు బండి అప్పారావు మరియు గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో "హౌస్ ఇనాగరేషన్"



**నమస్తే హైదరాబాద్ :** , పట్టణంలోని స్థానిక పామూరు నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో "హౌస్ ఇనాగరేషన్"శనివారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హౌస్ సిస్టంలోని విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించి.. వారికి ఇంగ్లీష్ ప్రావీణ్యం గల ఉపాధ్యాయులను హౌస్ మాస్టర్లుగా నియమించి విద్యార్థులలో స్పోకెన్ ఇంగ్లీష్ సామర్థ్యం పెంచేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుంది. ఇందులో మెరిట్ సాధించిన గ్రూపులను విజేతలుగా ప్రకటించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. గ్లోబల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ భాషను అనర్గళంగా మాట్లాడటం వలన ప్రపంచ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. విద్యా సంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. కాయిన్ సిస్టం ద్వారా విద్యార్థులలో ఇంగ్లీష్ భాష పట్ల అభిరుచి, ఆసక్తి పెరిగి తద్వారా %××,చీ×% లలో సీట్లు సాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు,డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరికొత్త వ్యూహం.. పిఠాపురంపై ఫుల్ ఫోకస్..



నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? పార్టీకి ఎవరు బలం? ఎవరు నష్టం? భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే దానిపై పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంతకీ ఆయన అమలుచేసిన ఆ కొత్త వ్యూహమేంటి?.. లాంటి వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. 2024 ఎన్నికల్లో వంద శాతం విజయం సాధించి.. దేశ చరిత్రలోనే జనసేన రికార్డ్ సృష్టించింది. ఆ పార్టీ అధినేత పవన్.. పిఠాపురం వేదికగా అసెంబ్లీకి వెళ్లి డిప్యూటీ సీఎం అయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న పవన్.. నియోజకవర్గంపై పూర్తి స్థాయి ఫోకస్ పెట్టలేని పరిస్థితి. కార్యకర్తలకు సమయం కేటాయించడానికి కూడా వీలు పడటం లేదు. వీటిని అధిగమించేందుకు సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు పవన్. దీని కోసం గ్రామ కమిటీలు వేయాలని నిర్ణయించారు. నేతతో కార్యకర్త అనే పేరుతో కమిటీలు వేయబోతున్నారు.కొత్త, పాత నేతలతో కమిటీల ఏర్పాటుకొత్త, పాత నేతలతో ఈ కమిటీలు ఏర్పాటు కాబోతున్నాయి. గ్రామాన్ని బట్టి ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు. ఈ కమిటీల ఎంపిక బాధ్యతను నలుగురికి పార్టీ అప్పగించింది. అందులో ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ఒకరు. పిఠాపురం అభివృద్ధితో పాటు కూటమి బలోపేతం కోసమే ఈ కమిటీ అని..పేర్కొంటున్నారు నాయకులు..అధికారులు.. నాయకుల తీరు తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నట్లు జనసేన నాయకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో నాయకులు, అధికారుల ప్రవర్తనను తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నారు జనసేన అధినేత పవన్. ఈ కమిటీలను స్వయంగా పవనే మానిటరింగ్ చేస్తారు.

# తురకపాలెంలో 23 మంది మిస్టరీ మరణాలు చెందిన సంఘటనలో బాధ్యులైన అధికారులను గుర్తించి సస్పెండ్ చేయాలి-

## శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు



గుంటూరు శివసేన పార్టీ రాష్ట్రా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ తురకపాలెంలో గత 90 రోజుల్లో 23 మంది అంతుచిక్కని వ్యాధితో చనిపోయారు .23 మంది మరణాలకు కారకులను గుర్తించి సస్పెండ్ చేయాలని ఆదేవిదంగా మృతుల కుటుంబాలకు 20 లక్షలు ఎక్సగ్రీసియా ఇవ్వాలని శివ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలోనే వైద్యరంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన గుంటూరుకి అత్యంత సమీపంలో ఉన్న తురకపాలెంలో 23 మంది చనిపోతున్న వైద్య అధికారులు నిమ్మకు నీరుత్తినట్లు వ్యవహరించడం చాల బాధాకరమని ఆవేదన చెందారు . ఈ పరిస్థితుల నేపథ్యంలో గ్రామ ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలిపారు. బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాలని, వారి ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను కోరారు.

# గ్రామపంచాయతీ మరియు సొసైటీ భవన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు...

అంగన్వాడి స్కూల్ ను సందర్శించి పిల్లల హాజరు పట్టికను పరిశీలించి వారికి అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు..

గ్రామ పర్యటనలో భాగంగా ఆకస్మికంగా రేషన్ షాపులను తనిఖీ చేసి రేషన్ కార్డు లబ్ధిదారులకు అందజేస్తున్న సన్నబియ్యం పంపిణీ చేశారు...

గ్రామస్తులందరూ అభివృద్ధికి అధికారులకు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే నాగరాజు...









**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లె గ్రామ పాత గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించి, దాని స్థానంలో ప్రభుత్వ స్థలంలో గ్రామ పంచాయతీ భవనం మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్మాణం కోసం గ్రామస్తులతో కలిసి పరిశీలించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

తొలుత అంగన్వాడి స్కూల్ ను సందర్శించి పిల్లల హాజరు పట్టికను పరిశీలించి వారికి అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి అన్ని మౌలిక వసతులు ఉన్నాయా లేవా అని అంగన్వాడి టీచర్ ని అడిగి తెలుసుకుని ఇంకేమైనా అవసరాలు ఉంటే నా దృష్టికి తీసుకరమ్మని తెలియజేశారు...

అనంతరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల రేషన్ కార్డు లబ్ధిదారులకు అందజేస్తున్న సన్నబియ్యం పంపిణీని పరిశీలించేందుకు, ఈ రోజు గ్రామ పర్యటనలో భాగంగా ఆకస్మికంగా రేషన్ షాపులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను నేరుగా సంప్రదించి, వారికి సరిపడా సన్నబియ్యం అందుతున్నదా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎటువంటి అవకతవకలు లేకుండా, పారదర్శకంగా చేరుకోవాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ఆధునిక సదుపాయాలతో కొత్త భవనం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతుల ప్రయోజనార్థం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీ ఏ సీ ఎస్) భవనం నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు...

అదే విధంగా గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నందు ఫీడర్ ఛానల్ వేరు వేరుగా అమర్చాలనీ తెలియజేయగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు...

గ్రామస్థుల అవసరాలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా పనులు చేపడతామని, అభివృద్ధి పథంలో మల్లారెడ్డి పల్లె గ్రామం ఒక మోడల్ గ్రామంగా మారేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు...

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

# ఎమ్మెల్యే ఇంటూరి నికలిసిన పోకూరి రాంబాబు



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కందుకూరు నియోజకవర్గానికి చెందిన పోకూరి రాంబాబు, శాసనసభ్యులుఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలను తెలిపారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ పోకూరి రాంబాబు కి కొత్త బాధ్యతలపై అభినందనలనుతెలుపుతూ, డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకొని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులలో కొనసాగాలని ఆకాంక్షించారు.

పోకూరి రాంబాబు మాట్లాడుతూ తనకు డైరెక్టరుగా అవకాశం కల్పించడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే ఇంటూరికు కృతజ్ఞతలను తెలుపుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ఎమ్మెల్యే ఏ బాధ్యత అప్పుజెప్పినా సమర్థంగా నిర్వహిస్తానని తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ డా. కంచర్ల శ్రీకాంత్ , ఏపీయూడబ్ల్యు ఐడిసిచైర్మన్ కుప్పం రాజశేఖర్, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలను తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ కేసు లో బెయిలుఉండదు

## సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం జాతీయ మానవ హక్కుల సంఘం నేషనల్ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి

**నమస్తే హైదరాబాద్** షెడ్యూల్డ్ కులాలు. షెడ్యూల్డ్ తెగల అత్యాచార నిరోధక చట్టం ఒక బలహీన వర్గానికి సంబంధించిన సామాజిక ఆర్థిక స్థితిగ తులను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిందని. ఈ చట్టం కింద దాఖలైన కేసుల్లో అరెస్టుకు ముందే నిందితులకు బెయిలు మంజూరు చేయడం నిషిద్ధమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం అని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి సంస్థ నేషనల్ చైర్మన్ ఆర్ కే .కంబగిరి స్వామి పేర్కొన్నారు. అనంతరం ఆయన కొలిమిగుండ్ల లోనీ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో మాట్లాడుతూ అత్యాచార నిరోధక చట్టం కింద నిందితుడైన ఓ వ్యక్తి బాంబే హైకోర్టు జారీ చేసిన ముందస్తు బెయిలును రద్దు చేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్. జస్టిస్ కె . వినోద్ చంద్రం. జస్టిస్ ఎన్. వి. అంజరియా లతో కూడుకున్న ధర్మాసనం ఈ వ్యాఖ్య చేసింది. దీని ద్వారా ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు న్యాయం జరగటంతో పాటు వారికి చట్ట ప్రకారం రావలసిన నష్టపరిహారం కూడా అందించేందుకు అవకాశం ఉంటుందని అదేవిధంగా నిందితులకు కూడా శిక్షలు పడేవిధంగా ఈ తీర్పు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు ముఖ్యంగా దేశవ్యాప్తంగా అనేక రకాలుగా ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు న్యాయం జరగకపోగా నిందితులు కూడా బహిరంగంగా మరల ఎస్సీ ఎస్టి లపై దాడులు చేయటం పరిపాలిటీగా మారిపోయిందని ఈ నేపథ్యంలో ఈ తీర్పు చాలా ప్రాధాన్యతను సంతరించుకుందని తెలిపారు



# సినిమా



## సూర్య సినిమాలో సీనియర్ హీరోయిన్.. ఫుల్ ఖుష్ అవుతున్న ఫ్యాన్

కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన రెట్రో చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో నటిస్తుండగా, పూజా హెగ్డే హీరోయిన్ గా చేస్తుంది. ఈ చిత్రం మే 1, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా తర్వాత, సూర్య తన 45 చిత్రంలో నటిస్తున్నాడు. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో సూర్యకు జోడీగా.. త్రిష నటిస్తుంది. సూర్య, త్రిష ఇద్దరూ ఈ సినిమాలో న్యాయవాదులుగా కనిపించనున్నారు. ఆసక్తికర కథతో ఆర్జే బాలాజీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.ఈ సినిమా తర్వాత సూర్య తమిళ చిత్రం వాడివాసల్ లో నటించనున్నాడని తెలిసిందే. వీటితో పాటు లక్కీ భాస్కర్, సార్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలకు దర్శకత్వం వహించిన టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి డైరెక్షన్లో కూడా ఓ సినిమా చేయనున్నారు సూర్య. ఈ సినిమాకు సంబంధించిన ప్రకటనలు త్వరలో వెలువడతాయని కూడా చెబుతున్నారు. ఇప్పటికే ఈ సినిమా గురించి కొలువుడ్ లో ఆసక్తికర టాక్ నడుస్తుంది. ఇంకా అనౌన్స్ కానీ ఈ సినిమాలో నటించే హీరోయిన్ గురించి కూడా ఇప్పుడు టాక్ వినిపిస్తుంది.ఈ చిత్రంలో నటి మమిత బైజు కూడా ఒక ప్రధాన పాత్రలో నటించనుంది. వీరిద్దరూ గతంలో దర్శకుడు బాలా దర్శకత్వం వహించిన వనంగాన్ చిత్రంలో నటించారు. కానీ ఆ సినిమా నుంచి అనివార్యకారణాల వల్ల సూర్య, మమిత ఇద్దరూ తప్పుకున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు సూర్య సినిమాలో మరో హీరోయిన్ కూడా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఆమె ఎవరో కాదు సూర్య సతీమణి జ్యోతిక.. ఇప్పుడు ఇదే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో సూర్య, జ్యోతిక కలిసి నటిస్తున్నారని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరి ఈవార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది. సూర్య, జ్యోతిక కలిసి నటించనున్నారని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





## బ్రహ్మాస్త్రం.. ఒకే ఒక కప్పుతో.. లవర్ లాంటి లివర్‌ను కాపాడుకోండి..

తరచుగా ప్రజలు అలసట, తలనొప్పి నుంచి ఉపశమనం పొందడానికి, నిద్ర నుండి బయటపడటానికి కాఫీని తీసుకుంటారు. కాఫీ తాగడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కాఫీ కాలేయ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని మీకు తెలుసా?.. అవును బ్లాక్ కాఫీ (చక్కెర పాలు లేకుండా) తాగడం వల్ల కాలేయ సమస్యలు నయమవుతాయి. కాఫీ తాగడం వల్ల కాలేయ వాపు, కొవ్వు కాలేయం, సిర్రోసిస్ వంటి సమస్యలు నయమవుతాయి. కాఫీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. కాఫీ కాలేయానికి మేలు చేస్తుంది..

కాఫీలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కాలేయంలో మంట లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఆల్కహాల్ లేని ఫ్యాటీ లివర్ సమస్యను నయం చేయవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం.. రోజుకు 1 నుండి 2 కప్పుల బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

కాఫీ ఎలా, ఎప్పుడు తాగాలి? ..

పాలు, చక్కెరతో అలాగే.. తప్పుడు సమయంలో కాఫీ తాగితే మీకు ఎటువంటి ప్రయోజనం లభించదు.. మీరు ఎప్పుడు కాఫీ తాగాలో ఇప్పుడు తెలుసుకుందాం.. మీరు ఖాళీ కడుపుతో కాఫీ తాగకూడదు. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల సమస్య పెరుగుతుంది.

అల్పాహారం తర్వాత 1 నుండి 2 గంటల తర్వాత మీరు కాఫీ తాగవచ్చు.

ఇది కాకుండా, రాత్రి కాఫీ తాగకూడదు. రాత్రి కాఫీ తాగడం వల్ల నిద్ర సమస్యలు వస్తాయి.

ముఖ్యంగా బ్లాక్ కాఫీని మాత్రమే తీసుకోవాలి.. దానిలో పాలు, చక్కెరను అస్సలు కలపకూడదు..

కాఫీ ఎవరు తాగకూడదు

కాఫీ తాగడం వల్ల కాలేయ సంబంధిత సమస్యలు నయమవుతాయి. కానీ కాఫీ తాగడం వల్ల కొంతమందికి కూడా హాని కలుగుతుంది.

అధిక రక్తపోటు ఉన్న రోగులు కాఫీ తాగకూడదు. కాఫీ తాగడం వల్ల అధిక బిపి సమస్య పెరుగుతుంది.

గర్భిణీ స్త్రీలు కూడా కాఫీ తాగకూడదు.

అలెర్జీ సమస్యలు ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు.



## రోజూ పరగడుపునే కొబ్బరి తినండి.. ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టండి..

కొబ్బరిలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉన్నాయి. కనుక దీనిని సూపర్ ఫుడ్ అంటారు. ఇందులో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి శక్తిని అందిస్తాయి. అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. ముఖ్యంగా కొబ్బరిని ఖాళీ కడుపుతో తింటే..మరింత అధికంగా ప్రయోజనాలు లభిస్తాయి. ఆయుర్వేదంలో కూడా కొబ్బరి జీర్ణక్రియ, రోగనిరోధక శక్తికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో తెలుసుకుందాం.

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. గ్యాస్, మలబద్ధకం, ఆమ్లత్వంతో బాధపడేవారు ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరిని ఖచ్చితంగా తినాలి.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది కొబ్బరిలో మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్ (%వీజు%లు) ఉన్నాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. కొవ్వును కాల్చడానికి సహాయపడతాయి. ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా కొబ్బరి తినడం వల్ల బరువు తగ్గవచ్చు.

రోగనిరోధక శక్తిని బలోపేతం కొబ్బరిలో యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరిని తినడం వలన శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.

గుండె ఆరోగ్యం కోసం కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్తపోటును సమతుల్యం చేస్తుంది.

అద్భుతమైన శక్తి వనరు ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటారు. దీనిలో ఉండే ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు తక్షణ శక్తిని అందిస్తాయి. అలసట త్వరగా రాకుండా నిరోధిస్తుంది.

చర్మం, జుట్టుకు ప్రయోజనకరం కొబ్బరి తినడం వల్ల శరీరానికి హైడ్రేషన్ లభిస్తుంది. ఇది చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే జుట్టు బలంగా, మెరుస్తూ ఉంటుంది.

ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణక్రియ, బరువు తగ్గడానికి సహాయపడటమే కాదు రోగనిరోధక శక్తి , గుండె ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

## కేవలం 17 పరుగుల దూరంలో.. ఆసియా కప్‌లో హార్దిక్ పాండ్యా అరుదైన రికార్డు

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభమవుతుంది. టీమిండియా సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అరుదైన రికార్డును నెలకొల్పడానికి సిద్ధంగా ఉన్నాడు. కేవలం 17 పరుగుల దూరంలోనే హార్దిక్.. చరిత్రలో తన పేరు లిఖించుకోనున్నాడు.

హార్దిక్ పాండ్యాకు అరుదైన అవకాశం..

ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో హార్దిక్ ఇప్పటివరకు 83 పరుగులు చేసి, 11 వికెట్లు తీసుకున్నాడు. మరో 17 పరుగులు చేస్తే, ఈ ఫార్మాట్‌లో 100 పరుగులు, 10ం వికెట్లు సాధించిన మొదటి ఆటగాడిగా హార్దిక్ నిలుస్తాడు. సీనియర్ ఆటగాడిగా, బ్యాట్, బాల్‌తో హార్దిక్ పాత్ర టీమిండియా టైటిల్ డిఫెన్స్‌లో చాలా కీలకం. జట్టు సమతూల్యతకు అతను చాలా ముఖ్యమైన ఆటగాడు. అతని ప్రదర్శనపై అభిమానులు కూడా నిఘా ఉంచారు.

భారత్ %-% పాకిస్థాన్ మధ్య హై-ఓల్టేజ్ మ్యాచ్..

భారత జట్టు రెండవ గ్రూప్ మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఆ తర్వాత భారత్ సెప్టెంబర్ 19న ఒమన్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. రెండు మ్యాచ్‌లు గెలిస్తే సూపర్ ఫోర్ బెర్త్‌ను ఖరారు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండా సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఉన్న భారత జట్టు, ఈ టోర్నమెంట్‌లో తమ ప్రస్థానాన్ని అద్భుతంగా ప్రారంభించాలని చూస్తుంది.

కెప్టెన్సీ కోల్పోయినా.. సైలెంట్?గా హార్దిక్

ఒకప్పుడు రోహిత్ శర్మకు వారసుడిగా భావించిన హార్దిక్ పాండ్యా ఇప్పుడు భారత నాయకత్వ బృందంలో లేడు. ఆసియా కప్‌కు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా, శు



భమన్ గిల్ డిప్యూటీగా వ్యవహరిస్తున్నారు. వైస్ కెప్టెన్సీని కోల్పోయినప్పటికీ, హార్దిక్ ఈ విషయంపై మౌనంగా ఉండి తన ఆటపై దృష్టి పెట్టాడు. అతను ఆడిన 114 టీ20లలో 141.67 స్ట్రైక్ రేట్‌తో 1812 పరుగులు చేసి, 94 వికెట్లు తీసుకున్నాడు. అతని ఉనికి ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు విజయానికి చాలా ముఖ్యం.

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ అయిన హార్దిక్, గురువారం సాయంత్రం దుబాయ్ చేరుకున్నాడు. శుక్రవారం నుంచి ఈ టోర్నమెంట్ కోసం ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. హార్దిక్ పాండ్యా ఇటీవల మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో న్యూజిలాండ్‌పై భారత జట్టు గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో కూడా రాణించాడు. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్‌ను క్వాలిఫైయర్ 2 వరకు నడిపించాడు.



## ఒకే ఒక్క అడుగు దూరంలో చరిత్ర సృష్టించడానికి అర్ష్‌దీప్ సింగ్ రెడీ.

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభమవుతుంది. భారత జట్టు తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆతిథ్య జట్టుతో ఆడనుంది. ఈ టోర్నమెంట్‌లో పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌పై అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే అతను టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఒక ముఖ్యమైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. ఇప్పటికే 99 వికెట్లు తీసిన అర్ష్‌దీప్.. మరో ఒక వికెట్ సాధిస్తే, ఈ ఫార్మాట్‌లో 100 వికెట్లు తీసిన మొదటి భారతీయ బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.

భారత టీ20ఐ వికెట్ల చార్ట్?లో..

ప్రస్తుతం భారత టీ20ఐ వికెట్ల చార్ట్‌లో అర్ష్‌దీప్ సింగ్ తర్వాత యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో, హార్దిక్ పాండ్యా (94), జస్ప్రీత్ బుమ్రా (89) ఉన్నారు. మూడు అంకెల మార్క్‌ను చేరుకోవడం ద్వారా అర్ష్‌దీప్.. భారత బౌలింగ్ చార్ట్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంటాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ ఫాస్ట్ బౌలర్‌కు మరో అరుదైన రికార్డు సాధించే అవకాశం కూడా ఉంది. ఈ ఆసియా కప్‌లో అతను 100 వికెట్ల మార్క్‌ను చేరుకుంటే, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన అత్యంత వేగవంతమైన పేసర్‌గా నిలుస్తాడు. ప్రపంచవ్యాప్తంగా రషీద్ ఖాన్ (అఫ్గానిస్థాన్), సందీప్ లమిచానే (నేపాల్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే అతని కంటే ముందు ఈ ఘనత సాధించారు. అర్ష్‌దీప్ ఈ ఘనత సాధించిన నాల్గవ ఫాస్ట్ బౌలర్‌గా నిలుస్తాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..